www.kalamjyothi.com

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

సోమవారం
16.11.2026

తెలంగాణలో కొత్త పింఛన్ల జాతర

రాష్ట్రంలోని పేద, బడుగు బలహీన వర్గాలకు తెలంగాణ ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. చేయూత పథకం కింద కొత్తగా 4,63,857 మందికి సామాజిక భద్రతా పెన్షన్లను మంజూరు చేస్తూ తుది జాబితాను విడుదల చేసింది. వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలతో పాటు కల్లుగీత, చేనేత కార్మికులకు ఈ జాబితాలో ప్రధాన ప్రాధాన్యత కల్పించారు. జిల్లాల వారీగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అత్యధికంగా లబ్ధిదారులు ఎంపిక కాగా, ఈ నెల 19వ తేదీ నుంచే లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ కానుంది.


కలంజ్యోతి, హైదరాబాద్



- చేయూత కింద 4.63 లక్షల మందికి మంజూరు
- వితంతువులు, దివ్యాంగులు, కార్మికులకు ప్రాధాన్యం
- హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే అత్యధిక లబ్ధిదారులు
- ఈ నెల 19న నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ

2 లో

కలంజ్యోతి RPతో ముఖాముఖి INTERVIEW




సాధారణ కార్మిక నాయకుడిగా జీవితాన్ని ప్రారంభించి, తన కష్టంతో ఎదిగి నేడు సమాజ సేవకు, కుల సంఘాల బలోపేతానికి అందిస్తున్న ఆదర్శ నేత బోగి బాలరాజు. సనత్‌నగర్ రాజకీయాల్లో, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో అందరికీ సుపరిచితులైన ఆయనను అందరూ ఆప్యాయంగా డాడీ అని పిలుచుకుంటారు. ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయడంతో రాబోయే ఎన్నికల్లో కార్పొరేటర్ బరిలో దిగేందుకు సిద్ధమవుతున్న ఆయన, తన రాజకీయ ప్రస్థానం, సేవా కార్యక్రమాలపై కలంజ్యోతితో ప్రత్యేకంగా ముచ్చటించారు.

తలసాని తలిస్తే.. ప్రజాసేవ చేస్తా..

మా ఎమ్మెల్యే అవకాశం ఇస్తే.. కార్పొరేటర్ బరిలోకి దిగుతా

- కార్మికుడిగా మొదలై.. కష్టజీవుల అప్తుడిగా ఎదిగిన బాలరాజు
- మున్నూరు కాపు సంఘం బలోపేతంలో తనదైన ముద్రవేసిన 'బోగి'
- ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతో నిత్యం జనంలోనే ఉండే నేత
- ఆపదలో ఆదుకునే సనత్‌నగర్ 'డాడీ'గా గుర్తింపు
- సమస్యలకు ఎదురెళ్లి పరిష్కరించే 'బాలయ్య'గా పేరు
- ప్రస్తుత రాజకీయ తీరుపై స్పష్టమైన వైఖరితో ముందుకు
- సంతానం నిబంధన ఎత్తివేతతో ప్రత్యక్ష ఎన్నికల బరికి సై

5 లో..



మూసుకొస్తున్న అల్పపీడనం

- తెలంగాణలో పలు జిల్లాలకు వర్ష సూచన
- 20న ఉత్తర కోస్తాంధ్ర తీరం దాటే అవకాశం
- 21, 22 తేదీల్లో ఇతర జిల్లాల్లోనూ ప్రభావం

3 లో

కొండగట్టులో అంజన్న నిజరూప దర్శనం

- 60 ఏళ్ల తర్వాత అరుదైన ఘట్టం
- నవంబర్ 15 నుంచి చందనోత్సవం
- 40 రోజుల పాటు స్వామివారి నిజరూప దర్శనం

3 లో





తెలంగాణను వణికిస్తున్న చలి

- గణనీయంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు
- వారం పాటు పొడి వాతావరణం
- హైదరాబాద్‌లో 18.2 డిగ్రీలకు కనిష్ఠ ఉష్ణోగ్రత

3 లో

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
2
సోమవారం 16.11.2026
www.kalamjyothi.com

తెలంగాణలో కొత్త పింఛన్ల జాతర



కలంజ్యోతి, హైదరాబాద్ (సెప్టెంబర్ 15) : రాష్ట్రంలోని పేదలు, మహిళలు, వివిధ రంగాల కార్మికులకు అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వం చేయూత పథకం కింద కొత్తగా 4,63,857 మందికి సామాజిక భద్రతా పెన్షన్లను మంజూరు చేసింది. చాలా కాలంగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులను గుర్తించి ప్రభుత్వం ఈ మేరకు తుది జాబితాను విడుదల చేసింది. ప్రభుత్వం ప్రకటించిన ఈ కొత్త పెన్షన్ల జాబితాలో ప్రధానంగా ఐదు వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చారు. వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలతో పాటు కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులను అర్హులుగా ఎంపిక చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించారు.

ఆ జిల్లాల్లోనే అత్యధికం..

జిల్లాల వారీగా ఎంపికైన లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తే రాష్ట్రంలోనే అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలో 35,730 మంది కొత్త పెన్షన్లకు అర్హత సాధించారు. ఆ తర్వాతి స్థానాల్లో రంగారెడ్డి జిల్లాలో 30,232 మంది, నల్గొండ జిల్లాలో 26,546 మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే ఏజెన్సీ, తక్కువ జనాభా కలిగిన జిల్లాల్లో లబ్ధిదారుల సంఖ్య తక్కువగా నమోదైంది. ముఖ్యంగా ములుగు జిల్లాలో రాష్ట్రంలోనే అత్యల్పంగా 4,087 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6,457 మంది మాత్రమే కొత్త పెన్షన్లకు ఎంపికైనట్లు ప్రభుత్వం వెల్లడించింది.

ఆ రోజు నుంచే బ్యాంకు ఖాతాల్లోకి నగదు..

ఎంపికైన లబ్ధిదారులందరికీ ఈ నెల 19న నేరుగా వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి పెన్షన్ నగదును జమ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో లక్షలాది పేద కుటుంబాలకు తక్షణ ఆర్థిక ఊరట లభించనుంది.

సీఎం సహాయనిధి ఆపన్నహస్తం

ఏఎంసీ వైస్ చైర్మన్ నంది కిషన్, బండారి బాల్ రెడ్డి



కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట (సెప్టెంబర్ 15) : పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఆపన్నహస్తంగా నిలుస్తోందని ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ నంది కిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి బాల్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు ఈ పథకం ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నంది విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు ఆధ్వర్యంలో 14 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.6,47,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నంది కిషన్, బండారి బాల్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. అర్హులైన బాధితులు సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకుంటే నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి, వారి ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని, ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు అంతెరువుల గోపాల్, ఎండీ ఇమామ్ భాయ్, గోలిపెల్లి ప్రతాపరెడ్డి, గంట వెంకటేష్ గౌడ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



కలంజ్యోతి, నర్సంపేట (సెప్టెంబర్ 15) : వరంగల్ జిల్లా ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌సీటీ టార్గెట్లను ఎత్తివేసి, జాబ్ చార్ట్ ప్రకారమే ఆశా వర్కర్లతో విధులు నిర్వహించాలని కోరారు. గత కొన్ని నెలలుగా ఆశా వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశా వర్కర్ల హక్కుల సాధన కోసం నిర్వహించే ధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఐక్యతను చాటాలని గోనె యువరాజు కోరారు.

త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం

జల్లి సర్పంచ్ యాట సుధాకర్

కలంజ్యోతి కథనానికి స్పందన



కలంజ్యోతి, చెన్నారావుపేట (నవంబర్ 15) : నవంబర్ 13న 'కలంజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన 'చీకట్లోనే జల్లి తండా ప్రజలు' అనే కథనానికి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ స్పందించారు. జల్లి తండా మీదుగా వెళ్లే 11 కేవీ విద్యుత్ లైన్ కారణంగా గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలు, ఈదురుగాలుల కారణంగా 11 కేవీ లైన్ సాధారణ విద్యుత్ లైన్‌పై తెగిపడటంతో గ్రామంలోని సుమారు 30 విద్యుత్ స్తంభాలకు సరఫరా నిలిచిపోయిందని పేర్కొన్నారు. గతంలోనూ ఇదే సమస్య పలుమార్లు తలెత్తడంతో అధికారులు మూడు సార్లు మరమ్మతులు చేపట్టినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదని వివరించారు.

శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం..

కలంజ్యోతి కథనం ద్వారా ఈ సమస్య తన దృష్టికి వచ్చిందని సర్పంచ్ యాట సుధాకర్ తెలిపారు. స్థానిక విద్యుత్ అధికారుల సహకారంతో త్వరలోనే మరమ్మతులు పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయం లేకుండా, వీధి దీపాల సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



వీకట్లోనే జల్లి తండా ప్రజలు

- వీధి దీపాలు వెలగక తీవ్ర ఇబ్బందులు
- పట్టించుకోని పాలకవర్గం
- తక్షణమే మరమ్మతులు చేయించాలని డిమాండ్

కలంజ్యోతి, చెన్నారావుపేట (నవంబర్ 13) : జల్లి తండా గ్రామంలోని పలు వీధుల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు రాత్రి వేళల్లో చీకట్లోనే కాలక్షేపాలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధులన్నీ పూర్తిగా చీకటిమయంగా మారడంతో ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.

పట్టించుకోని సర్పంచ్, వార్డు సభ్యులు..

తండాలో నెలకొన్న ఈ వీధి దీపాల సమస్యను సర్పంచ్, సంబంధిత వార్డు సభ్యుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి పరిష్కారం లభించలేదని తండా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పట్ల సంబంధిత ప్రజాప్రతినిధులు ఏమాత్రం స్పందించడం లేదని స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులు చేయించాలని డిమాండ్..

ఇప్పటికైనా సర్పంచ్, వార్డు సభ్యులు తక్షణమే స్పందించి తండాలోని అన్ని వీధుల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు పనిచేయని లైట్లకు మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో వెలుతురు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



పట్టభద్రుల ఓటరు నమోదు ప్రచారం

బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

కలంజ్యోతి, నర్సంపేట (సెప్టెంబర్ 15) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మండలం కమ్మపెల్లి గ్రామంలో రెండో రోజు బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఓటరుగా నమోదు చేసుకున్న పట్టభద్రులను కలిసి, ఇంకా నమోదు చేసుకోని అర్హులైన పట్టభద్రులు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్మపెల్లి గ్రామ సర్పంచ్ మిట్టగడపల లక్ష్మీ చిరంజీవి, ఉపసర్పంచ్ అల్లే రవికుమార్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మిట్టగడపల మల్లయ్య, గ్రామ కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్, వార్డు సభ్యులు మిట్టగడపల తిరుపతి, కొమ్ముక సుమన్ పాల్గొన్నారు.

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

3

సోమవారం 16.11.2026

www.kalamjyothi.com



భరతుడు పుట్టిన దేశం కాబట్టే
భారతదేశంగా పేరొందింది

బ్రహ్మశ్రీ డాక్టర్ గార్రెపల్లి మహేశ్వరశర్మ

కలంజ్యోతి, ఎల్లారెడ్డిపేట (సెప్టెంబర్ 15) : భరతుడు పుట్టిన దేశం కాబట్టే భారతదేశంగా పేరొచ్చిందని పౌరాణిక ప్రవర ప్రవచన చక్రవర్తి, శ్రీ శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రి ప్రియ శిష్యులు బ్రహ్మశ్రీ డాక్టర్ గార్రెపల్లి మహేశ్వర శర్మ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని భక్త సత్సంగ సదనంలో 66వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 20వ తేదీ వరకు శ్రీమద్భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞం నిర్వహించనున్నట్లు సత్సంగ సదనం, శ్రీశ్రీశ్రీ సరస్వతి గోవిందరాజుల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తెలిపారు. 13వ తేదీ నుండి ప్రతినిత్యం సత్సంగ సదనంలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రభాత భేరి, గీతా పారాయణం, సూర్య నమస్కారములు, సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సత్సంగ సదనం అధ్యక్షుడు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి బోధనలు చేస్తారని పేర్కొన్నారు.

సనాతన ధర్మాన్ని కాపాడాలి..

ఈనెల 20వ తేదీన శుక్రవారం ఉదయం నగర సంకీర్తన అనంతరం లిఖిత రామకోటి స్తూపం నందు శ్రీరామ నామస్మరణతో భక్తులతో కలిసి అధ్యక్షుడు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు హరికథ భాగవతారిణి వావిలాల నాగరాణి చేత కల్యాణం హరికథ కార్యక్రమం ఉంటుందని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, హిందూ సనాతన ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని సత్సంగ సదనం అధ్యక్షుడు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా పిలుపునిచ్చారు.





అర్హులకు పెన్షన్ పత్రాల పంపిణీ

నడవలేని వారి ఇళ్లకే వెళ్లి అందజేత

కలంజ్యోతి, చెన్నారావుపేట (సెప్టెంబర్ 15) : చెన్నారావుపేట మండలంలోని పాత మద్దుంపురం గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ననుమాస కర్ణాకర్, ఉపసర్పంచ్ అలవాల శ్రీనివాస్ గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యంగా నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, ఇతర లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పత్రాలను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే లక్ష్యంతో గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ కుమారి, పీఏసీఎస్ డైరెక్టర్ ననుమాస వీరస్వామి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



కలంజ్యోతి, చెన్నారావుపేట (సెప్టెంబర్ 15) : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్లకు సంబంధించి లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం చెన్నారావుపేట మండలంలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట మండలంలో మొత్తం 691 మంది లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్ర భుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,900 పెన్షన్లు మంజూరు కాగా మరో 400 దరఖాస్తు లు పరిశీలన దశలో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఎంఆర్ఓ అభిద్ అలీ, ఎంపీడీవో సాయి శివానంద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్, పీఏసీఎస్ వైర్మన్లు భూక్య గోపాల్ నాయక్, మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి, స్థానిక సర్పంచ్ కంది శ్వేత, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, సొసైటీ డైరెక్టర్ మంద యాకయ్య గౌడ్, నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

దూసుకొస్తున్న అక్వాన్ తుపాను

కలంజ్యోతి, హైదరాబాద్ (సెప్టెంబర్ 15) : బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ మార్పుల కారణంగా తెలుగు రాష్ట్రాలకు తుపాను ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం క్రమంగా వాయుగుండంగా మారి తుపానుగా బలపడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపానుకు అక్వాన్ అని నామకరణం చేశారు.

పలు జిల్లాల్లో భారీ వర్షా లు..

ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ తుపాను ఉత్తరవాయువ్య దిశగా ప్రయాణించి నవంబర్ 20 నాటికి ఉత్తర కోస్తాంధ్ర తీరాన్ని దాటే అవకాశాలు ఉన్నాయి. దీని ప్రభావంతో నవంబర్ 20 నుంచి 22 వరకు తెలంగాణలోని తూర్పు, దక్షిణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. 21, 22 తేదీల్లో రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడా తుపాను ప్రభావం కనిపిస్తుందని అధికారులు తెలిపారు.

కొండగట్టులో అంజన్న నిజరూప దర్శనం

కలంజ్యోతి, జగిత్యాల : జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న భక్తులకు ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమవుతోంది. సుమారు ఆరు దశాబ్దాల తర్వాత అంజన స్వామి నిజరూప దర్శనం కల్పించే అరుదైన కార్యక్రమానికి వేళయింది. నవంబర్ 15 నుంచి 20 వరకు కొండగట్టులో అత్యంత వైభవంగా చందనోత్సవ మహా సంప్రోక్షణ వేడుకలు ప్రారంభమయ్యాయి. దశాబ్దాలుగా స్వామివారి మూలవిరాట్టుకు పూస్తున్న చందనపు పొరలను ప్రత్యేక పద్ధతిలో తొలగించే బృహత్తర కార్యక్రమం మొదలైంది.

40 రోజుల పాటు నిజరూప దర్శన భాగ్యం..

ఆరు దశాబ్దాలుగా స్వామివారి అలిమేరుపై పేరుకుపోయిన చందనపు పొరలను శాస్త్రోక్తంగా తొలగించిన అనంతరం భక్తులకు అంజన్న నిజరూప దర్శనం లభించనుంది. నవంబర్ 21 నుంచి డిసెంబర్ 29 వరకు సుమారు 40 రోజుల పాటు భక్తులు స్వామివారి నిజరూపాన్ని కళ్లారా వీక్షించి తరించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ అరుదైన ఆధ్యాత్మిక ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు కొండగట్టుకు తరలివచ్చే అవకాశం ఉంది.

ఘనంగా ఏర్పాట్లు, ప్రముఖులకు ఆహ్వానం..

ఈ చారిత్రాత్మక ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను ఆలయ అధికారులు పకడ్బందీగా చేపట్టారు. ఈ మహా సంప్రోక్షణ మహోత్సవాలకు ముఖ్యమంత్రి సహా పలువురు ప్రముఖులకు ఇప్పటికే ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు అందజేశారు. దశాబ్దాల తర్వాత అంజన్న నిజరూపాన్ని దర్శించుకునే భాగ్యం కలగనుండటంతో భక్తుల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

తెలంగాణను వణికిస్తున్న చలి

కలంజ్యోతి, హైదరాబాద్ (సెప్టెంబర్ 15) : తెలంగాణలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుండటంతో ప్రజలు వణికిపోతున్నారు. శనివారం ఉదయం సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో ఈ సీజన్‌లోనే అత్యల్పంగా 11 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా చలి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత అధికంగా ఉంది. సంగారెడ్డి జిల్లాలోని కోహీర్‌తో పాటు జహీరాబాద్, మొగుడంపల్లి, న్యాల్‌కల్ వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. సిద్దిపేట జిల్లా నంగునూర్‌లో 12.5, మెదక్ జిల్లా చిట్కుల్‌లో 12.8 డిగ్రీల చొప్పున కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఉత్తర తెలంగాణ, రాజధానిలోనూ చలి పంజా..

రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో 11.2 డిగ్రీలు, ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని చోట్ల 11.5 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఇక రాజధాని హైదరాబాద్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత 18.2 డిగ్రీలుగా నమోదు కాగా, శివారు ప్రాంతాల్లో 14 డిగ్రీల వరకు నమోదైనట్లు నివేదికలు చెబుతున్నాయి.

మరో వారం రోజుల పాటు పొడి వాతావరణం..

రాష్ట్రంలో పొడి వాతావరణమే కొనసాగుతుందని తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఏస్), హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపాయి. రాబోయే వారం రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని, చలి తీవ్రత ఇలాగే కొనసాగే అవకాశం ఉందని అధికారులు



అంచనా వేస్తున్నారు. చలి పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం, రాత్రి వేళల్లో ప్రజలు బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

కలంజ్యోతి
తెలుగు దినపత్రిక
సోమవారం 16.11.2026
4
www.kalamjyothi.com



ప్రజా సమస్యలపై పోరాడాలి

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

కలంజ్యోతి, నర్సంపేట (సెప్టెంబర్ 15) : ప్రజా సమస్యలే ఎజెండాగా బీజేపీ కార్యకర్తలు నిరంతరం పోరాడాలని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. నర్సంపేట రూరల్ మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షుడు తలుగుల అంబేద్కర్ అధ్యక్ష తన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేయాలని, ప్రతి కార్యకర్త సైనికుడిలా సిద్ధంగా ఉంటూ బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని, ప్రతిపక్షాల వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రజా పక్షాన పోరాటం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

సమిష్టి కృషితో పార్టీ విజయానికి కృషి చేస్తాం..

అనంతరం మండల అధ్యక్షుడు తలుగుల అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లా నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు నర్సంపేట రూరల్ మండలంలో పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోకన్వీనర్ రామచంద్రారెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు జరుపుల వీరన్న, మాజీ ఎంపీటీసీ భాషబోయిన రాజు, ప్రధాన కార్యదర్శులు తల్లపెల్లి రాము, బంటు మదన్, ఉపాధ్యక్షులు బుసని సుదర్శన్, పురాని రమేష్, బోయిని సుధాకర్, తండా శ్రీనాథ్, కార్యదర్శి వంగ రవీందర్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, జూనియర్ వెంకటేశ్వర్లు, యువ మోర్చా మండల అధ్యక్షుడు బానోతు సాగర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బానోతు సాంబయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు అరపెల్లి నరసయ్య, మూడు సూక్య, కొడగని శ్యామ్, బానోతు వీరన్న, పొడల రాజు, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి కృతిక్‌కు గోగుల ఆశీర్వాదం

కలంజ్యోతి, నర్సంపేట (సెప్టెంబర్ 15) : నర్సంపేట పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో అవిజ్ఞ మీడియా రిపోర్టర్ సుమంత్ మేనల్లుడు చిన్నారి బండారి కృతిక్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి కృతిక్‌ను ఆశీర్వదించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదిగి, ఉన్నత చదువులు అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు కాసుల నాగేంద్రబాబు, యువమోర్చా అధ్యక్షుడు గోస్కుల సందీప్ యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సామల ప్రవీణ్ కుమార్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





క్రీడలతో విద్యార్థులకు సమగ్ర వికాసం

మెదక్ ఎంపీ రఘునందన్ రావు

కలంజ్యోతి, నర్సాపూర్ (సెప్టెంబర్ 15) : విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల సమగ్ర వికాసానికి ఎంతో దోహదపడతాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. హత్నూర మండలం దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు క్రీడా పోటీలలో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఓటమి, గెలుపులు సహజం..

క్రీడాకారులకు క్రీడలలో ఓటమి, గెలుపులు సహజమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఓడిన వారు ఎప్పుడూ అధైర్య పడకుండా గెలుపు దిశగా నిరంతరం ప్రయత్నం చేయాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ మల్లేశం గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు సంఘుసాని సురేష్ పటేల్, తోట రాజు పటేల్, హత్నూర మండల బీజేపీ అధ్యక్షుడు నాగ ప్రభు గౌడ్, జిల్లా నాయకుడు బిట్ల మహేష్, దౌల్తాబాద్ గ్రామపంచాయతీ సభ్యుడు శ్రావణ్, బీజేపీ నాయకులు గడ్డం రామరాజు, కుమ్మరి రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హత్నూర డీజేఎఫ్ కమిటీ ఏకగ్రీవం

- **మండల అధ్యక్షుడిగా మద్దెల పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా కిష్టయ్య**
- **రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి : జిల్లా కార్యదర్శి యాదయ్య**



కలంజ్యోతి, నర్సాపూర్ (సెప్టెంబర్ 15) : దళిత జర్నలిస్టుల హక్కుల సాధన, ఐక్యత, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేయాలనే లక్ష్యంతో దళిత జర్నలిస్టుల ఫోరం (డీజేఎఫ్) హత్నూర మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల స్థాయిలో దళిత జర్నలిస్టులను ఐక్యంగా సమీకరించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు సంఘటితంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. డీజేఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ముక్కగళ్ల యాదయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వరిగుంతం శంకర్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా మీనంపల్లి కిషన్ రావు, అధ్యక్షుడిగా మద్దెల పోచయ్య, ఉపాధ్యక్షుడిగా నాయికోటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా పరమేషుల కిష్టయ్య, సహాయ కార్యదర్శిగా కొండేగల్ల శ్రీధర్, కోశాధికారిగా బక్కోల్ల ప్రతాప్ ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా బ్యాగరి శ్రీహరి, ఆవుల మల్లేష్, నీరుడి మనోహర్, తూర్పాటి రమేశ్, బ్యాగరి పద్మారావు, నాయికోటి పవన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సంఘం బలోపేతానికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి..

ఈ సందర్భంగా డీజేఎఫ్ జిల్లా కార్యదర్శి ముక్కగళ్ల యాదయ్య మాట్లాడుతూ ఈ నెల 18న సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరం 11వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి ఉమ్మడి మెదక్ జిల్లా జర్నలిస్టులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత జర్నలిస్టుల సమస్యలు, హక్కులు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు రాష్ట్ర మహాసభలు కీలక వేదికగా నిలవనున్నాయని తెలిపారు. దళిత జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు వారికి తగిన భద్రత, గౌరవం, సామాజిక న్యాయం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

సంఘటిత పోరాటంతోనే హక్కుల సాధన..

జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అందించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలతో పాటు దళిత జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలను రాష్ట్ర మహాసభల్లో చర్చించి, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకు అనుగుణంగా తీర్మానాలు చేయనున్నట్లు వివరించారు. దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివక్ష, ఆర్థిక ఇబ్బందులు, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటం అవసరమని పేర్కొన్నారు. జర్నలిస్టులందరూ ఐక్యతతో ముందుకు సాగినప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని, డీజేఎఫ్ రాష్ట్ర మహాసభలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి జర్నలిస్టులు, సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సభలను విజయవంతం చేయాలని ముక్కగళ్ల యాదయ్య కోరారు.



బిర్సా ముండాకు ఘన నివాళి

ఆదివాసీ హక్కుల పరిరక్షణకు పోరాటం చిరస్మరణీయం

కలంజ్యోతి, కొత్తగూడ (సెప్టెంబర్ 15) : కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసీల ఆరాధ్య నాయకుడు ధర్తి ఆబా బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1875 నవంబర్ 15న జన్మించిన బిర్సా ముండా చిన్న వయసులోనే ఆదివాసీల భూమి, అడవి, హక్కుల పరిరక్షణ కోసం పోరాటం ప్రారంభించారని నాయకులు తెలిపారు. బ్రిటిష్ పాలకులు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి ఉద్యమించారని గుర్తుచేశారు.

ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి..

1900 జూన్ 9న జైలులోనే అమరుడైన ఆయన త్యాగం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆదివాసీల ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలు, స్వయంపాలన కోసం బిర్సా ముండా చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కుంజ నర్సింగరావు, పూనేం సందీప్ కుమార్, మల్లెల సారయ్య, సిద్ధబోయిన భాస్కర్, వజ్జ సారయ్య, కాంగ్రెస్ నాయకులు భూపతి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు వట్టం శ్రీను, సర్పంచ్ కంగాల నాగేశ్వర్ రావు, వార్డు సభ్యుడు సోలం వెంకన్న, ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ సిద్ధబోయిన భద్రయ్యతో పాటు ఆదివాసీ నాయకులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కలంజ్యోతి

తెలుగు దినపత్రిక

5

సోమవారం 16.11.2026

www.kalamjyothi.com


ప్రశ్న : కార్మిక నాయకుడిగా మీ ప్రస్థానం?

జవాబు : 1986లో యూనియన్ ప్రధాన కార్యదర్శిగా గెలిచి, 1994 వరకు నాలుగు పర్యాయాలు అంటే 8 ఏళ్లు కొనసాగాను. నా హయాంలో నవాజ్ ఖాన్‌ను ప్రెసిడెంట్‌గా, ఆ తర్వాత బీఎంఎస్, టీఎస్ రామారావు, శంకర్, మాజీ ఎమ్మెల్యే రామ్‌దాస్, మాజీ మంత్రి పీజేఆర్‌ను గెలిపించుకున్నా.



ప్రశ్న : ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన ఉందా?

జవాబు : ఇప్పటివరకు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు వారధిగా పనిచేశాను. ఏడుగురు సంతానం ఉండటంతో ఇన్నాళ్లు పోటీకి అవకాశం లేకుండేది. ఇప్పుడు ఆ నిబంధన ఎత్తివేయడంతో, మా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అవకాశం ఇస్తే కార్పొరేటర్ బరిలో దిగి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా.



పేరు : బోగి బాలరాజు (బిబిఆర్)

పుట్టిన తేది : 02.12.1961

స్వస్థలం : సుభాష్‌నగర్, సనత్‌నగర్ (సికింద్రాబాద్)

విద్యాభ్యాసం : 6వ తరగతి (ఎస్ఆర్‌నగర్, సనత్‌నగర్ స్కూల్)

తల్లిదండ్రులు : కి.శే. బోగి విరయ్య, సునీల

జీవిత భాగస్వామి : శశిరేఖ (జయశ్రీ)

పిల్లలు : హారిక, హారిణి, లావణ్య, శ్రీరేఖ, సౌజన్య, ప్రియవర్ధన్, పృథ్వీరాజ్

రాజకీయ పార్టి : భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)

రాజకీయ స్ఫూర్తి : శ్రీపతి రాజేశ్వర్‌రావు (మాజీ మంత్రి)

నచ్చిన నాయకులు : ఎన్టీఆర్, పి.జనార్ధన్‌రెడ్డి (పిజేఆర్), తలసాని శ్రీనివాస్‌యాదవ్

- కార్మికుడిగా మొదలై.. కష్టజీవుల ఆప్తుడిగా ఎదిగిన బాలరాజు
- మున్నూరు కాపు సంఘం బలోపేతంలో తనదైన ముద్రవేసిన 'బోగి'
- ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతో నిత్యం జనంలోనే ఉండే నేత
- ఆపదలో ఆదుకునే సనత్‌నగర్ 'డాడీ'గా గుర్తింపు
- సమస్యలకు ఎదురెళ్లి పరిష్కరించే 'బాలయ్య'గా పేరు
- ప్రస్తుత రాజకీయ తీరుపై స్పష్టమైన వైఖరితో ముందుకు
- సంతానం నిబంధన ఎత్తివేతతో ప్రత్యక్ష ఎన్నికల బరికి సై

కలంజ్యోతి RPతో ముఖాముఖి INTERVIEW

సాధారణ కార్మిక నాయకుడిగా జీవితాన్ని ప్రారంభించి, తన కష్టంతో ఎదిగి నేడు సమాజ సేవకు, కుల సంఘాల బలోపేతానికి అందిస్తున్న ఆదర్శ నేత బోగి బాలరాజు. సనత్‌నగర్ రాజకీయాల్లో, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో అందరికీ సుపరిచితులైన ఆయనను అందరూ ఆప్యాయంగా డాడీ అని పిలుచుకుంటారు. ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయడంతో రాబోయే ఎన్నికల్లో కార్పొరేటర్ బరిలో దిగేందుకు సిద్ధమవుతున్న ఆయన, తన రాజకీయ ప్రస్థానం, సేవా కార్యక్రమాలపై కలంజ్యోతితో ప్రత్యేకంగా ముచ్చటించారు.



తలసాని తలిస్తే.. ప్రజాసేవ చేస్తా..

మా ఎమ్మెల్యే అవకాశం ఇస్తే.. కార్పొరేటర్ బరిలోకి దిగుతా

కలంజ్యోతి బ్యూరో (నవంబర్ 16) : మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆశీస్సులతో అవకాశం లభిస్తే రాబోయే ఎన్నికల్లో కార్పొరేటర్ బరిలో దిగి ప్రజలకు మరింత చేరువగా సేవ చేస్తానని బీఆర్ఎస్ సీనియర్ నేత బోగి బాలరాజు స్పష్టం చేశారు. ఇన్నాళ్లు ప్రజలకు, ప్రజాప్రతినిధు లకు మధ్య వారధిగా పనిచేశానని, ప్రభుత్వం సంతాన నిబంధనను ఎత్తివేయడంతో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు మార్గం సుగమమైందని ఆయన తెలిపారు. కలంజ్యోతి ప్రతినిధికి ఇచ్చి న ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన తన రాజకీయ, సామాజిక ప్రస్థానం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అవి ఆయన మాటల్లోనే..

ప్రశ్న : మీకు రాజకీయ నేపథ్యం ఉందా?

జవాబు : లేదు. మా నాన్న వ్యాపారం చేసేవారు, నేను కూడా మొదట్లో రియల్ ఎస్టేట్ వ్యాపారంలోనే కొనసాగాను. 1973లో సనత్‌నగర్‌లోని ఫెడరల్ స్ప్రింగ్స్ (సైకిల్ చైన్) ఫ్యాక్టరీలో కార్మికుడిగా పనిచేశాను.

ప్రశ్న : ఆధ్యాత్మిక సేవలో మీ పాత్ర ఏమిటి?

జవాబు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ట్రస్టీ నంద్ అగర్వాల్ అందించిన అవకాశంతో సుభాష్‌నగర్ శ్రీసంతోషి మాత ఆలయానికి 4 ఏళ్లుగా చైర్మన్‌గా ఉన్నాను. ఎస్ఆర్‌టీ క్వార్టర్స్ సాయిబాబా ఆలయానికి 8 ఏళ్లుగా చైర్మన్‌గా సేవలందిస్తున్నాను.

ప్రశ్న : కుల సంఘం కోసం విరాళాలు ఇచ్చారట?

జవాబు : జగద్గిరిగుట్ట మున్నూరు కాపు సంఘం చైర్మన్‌గా, కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.3 కోట్ల విలువైన 320 గజాల స్థలాన్ని విరాళమిచ్చాను. భవన నిర్మాణానికి ఎమ్మెల్యే తలసాని గారు రూ.3.50 కోట్లు మంజూరు చేయగా, ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న : సంఘానికి యాదగిరిగుట్టలో కూడా స్థలం కొనుగోలు చేశారటా?

జవాబు : అవును. యాదగిరిగుట్టలో మున్నూరు కాపు సంఘానికి 2 ఎకరాల స్థలం కోసం, సంఘంలోని ప్రముఖులు ఏడుగురం కలిసి రూ.25 కోట్లు ఖర్చు చేసి కొనుగోలు చేసి సంఘానికి అప్పగించాము.

ప్రశ్న : జనాల్లోకి ఎలా వెళ్తున్నారు?

జవాబు : నాకు దైవభక్తి ఎక్కువ. కాలనీలో వినాయక చవితి, దుర్గామాత ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ, రెండు మూడు వేల మందికి అన్నదానం చేస్తాము. ఇంటి పక్కనే ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే నిరుపేద కుటుంబాలకు ఆఫీస్ దగ్గరకు వస్తరు.. వారి కష్టం చెప్పుకుంటారు. వారికి నాకు తోచినంత ఆర్థిక సాయం చేస్తుంటాను.





ప్రశ్న : అందరూ మిమ్మల్ని 'డాడీ' అని ఎందుకు పిలుస్తారు?

జవాబు : ఆ పిలుపు నాకు ఎంతో సంతృప్తినిస్తుంది. ఆ పిలుపు విన్నప్పుడల్లా అందరూ నా పిల్లలే అనే భావన కలుగుతుంది. ఎవరికి ఏ ఆపద వచ్చినా వారికంటే ముందు నిలబడి సాయం చేస్తాను, ఆ ఆప్యాయతతోనే వారు నన్ను అలా పిలుస్తారు.

ప్రశ్న : మీకు కుటుంబ సహకారం ఎలా ఉంటుంది?

జవాబు : పూర్తి సహకారం ఉంటుంది. ఇంటికి నాయకులు, కార్యకర్తలు వచ్చినప్పుడు నా భార్య శశిరేఖ అందరినీ పలకరిస్తూ, సహాయ సహకారాలు అందించడంలో తోడుగా ఉంటుంది. నా జీవిత లక్ష్యం ఉన్నంత కాలం ప్రజా సేవ చేయడమే.

ప్రశ్న : మీ పిల్లలు రాజకీయాల్లో ఉన్నారా?

జవాబు : పెద్దమ్మాయి హారిక, అల్లుడు బాయికాడ్ విజయ్ నాలుగేళ్లు పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్లుగా పనిచేసి, ప్రస్తుతం బీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా ఉన్నారు. చిన్న కుమారుడు పృథ్వీరాజ్ సనత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ యూత్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.

ప్రశ్న : నేటి రాజకీయాలపై మీ అభిప్రాయం?

జవాబు : ఒకప్పుడు కష్టపడి రాజకీయాలు చేసేవారు, ఇప్పుడు డబ్బు పెట్టి కొనుక్కుంటున్నారు. ఓటుకు నోటు సంస్కృతి వచ్చాకే విలువలు పోయాయి. నాయకులే దీన్ని అలవాటు చేశారు, ఈ సంస్కృతి పోయినప్పుడే ప్రజలు ప్రజా ప్రతినిధులను గల్లా పట్టి నిలదీయగలరు.



ప్రశ్న : ప్రస్తుతం ఏ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు?

జవాబు : మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడిగా ఉన్నాను. కైలాష్ నగర్ కాలనీకి 36 ఏళ్లుగా ఏకగ్రీవ అధ్యక్షుడిగా, సుభాష్ నగర్ కాలనీకి 14 ఏళ్లుగా అధ్యక్షుడిగా ప్రజల ఆదరణతో కొనసాగుతున్నాను. సుభాష్‌నగర్ శ్రీసంతోషి మాత ఆలయానికి 4 ఏళ్లుగా చైర్మన్‌గా ఉన్నాను. ఎస్ఆర్‌టీ క్వార్టర్స్ సాయిబాబా ఆలయానికి 8 ఏళ్లుగా చైర్మన్‌గా సేవలందిస్తున్నాను.

ప్రశ్న : రాజకీయాల్లోకి ఎలా వచ్చారు?

జవాబు : కార్మిక నాయకుడిగా వారందరితో నాకు సన్నిహిత సంబంధాలుండేవి. 1997లో ఫెడరల్ స్ప్రింగ్స్ కంపెనీ మూతపడటంతో, ఎన్టీఆర్ అభిమానిగా మాజీ మంత్రి శ్రీపతి రాజేశ్వర్‌రావు పిలుపు మేరకు టీడీపీలో చేరి రాజకీయాల్లోకి అడుగుపెట్టాను. ఆ తర్వాత పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పనిచేశాను. కార్మిక సంఘాల పోరాటాల నుంచి వచ్చిన అనుభవం నాకు ప్రజాసేవలో ఎంతో ఉపయోగపడింది.



కలం జ్యోతి
తెలుగు దినపత్రిక

ప్రశ్నిస్తే వ్యక్తిగతంగా నిందిస్తారా?

విశాఖపట్నంలో జరుగుతున్న అక్రమ కొండల తవ్వకాలపై ఆవేదన వ్యక్తం చేసినందుకు తనపై వస్తున్న ట్రోలింగ్‌పై టాలీవుడ్ హీరోయిన్ చాందినీ చౌదరి వీడియో ద్వారా ఘాటుగా స్పందించారు. ప్రశ్నలు అడిగినందుకు తనను నిందిస్తారా అని, తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు లేదా అని ఆమె ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో బాధ కలిగించే అంశాలపై స్వేచ్ఛగా మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని గుర్తుచేశారు. కేవలం ఆలోచనలు కలవలేదన్న కారణంతో బాధ్యతాయుతంగా స్పందించిన తనను తప్పబడుతూ వ్యక్తిగత దాడికి దిగడం ఎంతవరకు సమంజసమని చాందినీ చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు.



Printed and Published by PENDYALA JYOTHI on behalf of PENDYALA JYOTHI, Printed at Rudra Kakatiya Printers and Graphics H.no.183/85/12/38, Somidi Road, Kazipet, Warangal, 506003., Published at H.No. 30/1/426, Madikonda, Kazipet, Hanumakonda District. Telangana, 506142, Editor : RAMESH PENDYALA. Ph : 9494 009 003.